## ఓటమి ఎరుగని మహా
# యోధుడు వైఎస్సార్

- రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ప్రదాత వైఎస్సార్
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు నిర్వహించిన ఎడవల్లి

2



keratam.in

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

www.digital.keratam.in

ఆదివారం, 09 జూలై 2023



# ప్రైవేట్ స్కూళ్లలో 'ఫీజుల' దోపిడీ

- ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజుల వసూలు
- బడుల్లోనే యూనిఫామ్స్, నోట్, పాఠ్యపుస్తకాల విక్రయాలు
- పట్టించుకోని విద్యా శాఖాధికారులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు




**బూర్గంపాడు, జూలై08(కెరటం ప్రతినిధి)**

పిల్లలను ఉన్నతమైన నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రులన్న కార్పొరేట్ మోజు.. ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగా మారింది. తమ పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎంతైన ఖర్చు చేస్తారన్న బలహీనతను ప్రైవేట్ పాఠశాల యజమానులు ఆసరాగా తీసుకుంటున్నారు. ఫీజులు ఎంత పెంచినా అడిగేవారుండరని ఇష్టారీతిగా పెంచుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. పాఠశాలల్లో గత ఏడాది కంటే 10శాతానికి మించి ఫీజులు పెంచరాదని గతంలోనే విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసినా చాలా ప్రైవేటు సంస్థలు 20 నుండి 30శాతం వరకు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. కొన్ని పాఠశాలలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ ఒంటి చదువులకు రూ.20 వేల నుంచి రూ.30వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని తెలుస్తుంది. దీంతోపాటు అడ్మిషన్ ఫీజ్, బుక్స్, యూనిఫామ్, స్కూల్ వ్యాన్ ఫీజులు మరింతగా దండుకుంటున్నారు. దీంతో తల్లిదండ్రులు అప్పులుచేసి పిల్లలకు పీజులు కట్టే పరిస్తితివచ్చిందని అంటున్నారు తల్లిదండ్రులు.


**ఇష్టారాజ్యంగా ఫీజులు పెంపు...**

ఎలాంటి అనుమతులు లేకుండానే యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఏటా 20 నుంచి 30 శాతం ఫీజులు పెంచుతున్నారు. జీఓ నంబర్ 91 ప్రకారం, దరఖాస్తు రుసుము రూ.100, ప్రవేశ రుసుము రూ.500 మాత్రమే. పాఠశాలలో పుస్తకాలు, విద్యా సామగ్రిని కొనుగోలు చేయడానికి ఎటువంటి నియమాలు ఉండకూడదు.

సెక్షన్-8(1) ప్రకారం ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలింపియాడ్, కాన్సెప్ట్, ఈ-టెక్నో వంటి పదాలు విద్యాసంస్థ పేరులో చేర్చబడవు. జిఒ 88 ప్రకారం 200 మంది విద్యార్థులుండే పాఠశాలకు 700 చదరపు మీటర్ల క్రీడా మైదానం ఉండాలి. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. కానీ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టం, 2009 ప్రకారం ప్రతి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. ప్రభుత్వం గుర్తించిన ప్రతి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించి ఉచిత విద్యను అందించాలి.

**నియంత్రణ ఏది?**

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఫీజులు ఏ క్లాస్‌కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి. కానీ విద్యార్థి సంఘాలు పదేపదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఫీజులు వసూలుతో పాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు. ఇలా రకరకాల పేర్లతో కార్పొరేట్‌పై తలిదండ్రుల ఆశన్నే కాసుల రూపంలో మార్చుకుంటు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే మునుగుతా వేచి చూడాలి.






మోడీ పాలనలో తెలంగాణకు
## అన్యాయం

- విభజన హామీలు నెరవేర్చకుండా తెలంగాణపై మోడీ వివక్ష
- బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీ పేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం సంగతేంటే తేల్చండి
- అక్రమ అరెస్టుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నీరుగార్చొద్దు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో 'మోడీ గో బ్యాక్' నిరసన

2



## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

- తెలుగువారి బ్రాండ్ అంబాసిడర్ వైస్సార్
- మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి

3

# మోడీ పాలనలో తెలంగాణకు అన్యాయం

- విభజన హామీలు నెరవేర్చకుండా తెలంగాణపై మోడీ వివక్ష
- బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీ పేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం సంగతేంటే తేల్చండి
- అక్రమ అరెస్టుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నీరుగార్చొద్దు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో 'మోడీ గో బ్యాక్' నిరసన



**శామ్, జూలై 08(కెరటం ప్రతినిధి)**

మోడీ పాలనలో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని, బిజెపి పాలిత, యుపిఏ అనుకూల రాష్ట్రాలకు దోచిపెడుతూ తెలంగాణ పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని ఆసంబశివరావు అన్నారు. విభజన హామీలు నెరవేర్చని మోడీ తెలంగాణలో పర్యటించడాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. జిపి కార్మికుల నిరసన శిభిరం నుంచి బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద బైటాయించి నిరసన వ్యక్తంచేశారు. మోడీ పర్యటనను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయంతోపాటు రాష్ట్రంలోని కాళేశ్వరం సాగునీ ప్రాజెక్టుకు జాతీయ హోదం ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కాజీపేటలో ఇప్పటికే ఉన్న వ్యాగన్ వర్క్షాప్ స్థానంలో వ్యాగన్ రిపేర్ సెంటర్, వ్యాగన్ తయారీ యూనిట్ అని తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. మహారాష్ట్రలో, గుజరాత్ రాష్ట్రాల్లో కోచ్ ఫ్యాక్టరీను ఏర్పాటు చేసి తెలంగాణకు మొండిచేయి చూపించారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై బిజెపికి చిత్తశుద్ధిలేదని, కేవలం ఎన్నికల లబ్దికోసమే వ్యాగన్ యూనిట్ ప్రారం స్తున్నారని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును తుంగలో తొక్కి నిరుద్యోగుల ఆశలను గల్లంతు చేశారని, గిరిజన యూనివర్శిటీకి తిలోదకాలిచ్చి గిరిజన విద్యార్థులకు తీరని అన్యాయం చేశాడు విమర్శించారు. తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్న మోడీకి ఇక్కడ పర్యటించే హక్కు లేదని తెలంగాణపై మోడీ పెట్టుకున్న ఆశలను గల్లంతు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య వాసిరెడ్డి మురళి, బానోతు గోవిందు, కె.రత్నకుమారి, పోలమూరి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు ధనలక్ష్మి, షాహీన్, భాగ్యలక్ష్మి, షమీమ్, విజయలక్ష్మి, అబ్బులు, చంద్రయ్య, నాగయ్య, బాజోజు రవి, కత్తెర రవీందర్, కె.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.







# ఓటమి ఎరుగని మహా యోధుడు వైఎస్సార్

- రైతులకు ఉచిత విద్యుత్ అందంచిన ప్రదాత వైఎస్సార్
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు నిర్వహించిన ఎడవల్లి



**శామ్, జూలై 08(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అద్వర్యంలో దివంత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ముందుగా ఈ కార్యక్రమములో వైఎస్సార్ చిత్రపటంకి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ కడప లోక్ సభ నియోజకవర్గం నుండి 4సార్లు ఎన్నికైనారు,పులివెందుల నియజకవర్గం నుండి 6సార్లు విజయం సాధించారు రాష్ట్ర శాసనసభ ప్రతి పక్షనేతగా రెండు సార్లు,రాష్ట్ర ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా పనిచేశారు,1980 నుంచి 1983 దాకా గ్రామీణాభివృద్ధి,వైద్యశాఖ,విద్యుత్తు శాఖ మంత్రి పదవులు నిర్వహించాడు,1985 నుంచి 1998 వరకు పార్టీలో వైఎస్ నిత్య అసమ్మతి వాదీగా పేరు పడ్డాడు,కాంగ్రెస్ ముఖ్యమంత్రులందరితో ఆయన పోరాటం చేయాల్సి వచ్చింది 1989- 94 మధ్య కాలంలో ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నించిన సాధ్యపడలేదు,మర్రి చెన్నారెడ్డి,నేదురుమల్లి జనార్ధనరెడ్డి,కోట్ల విజయాస్కరరెడ్డి వంటి నేతలతో ఆయన రాజకీయ యుద్దమే చేశారు,వారికి వ్యేతిరేకంగా క్యాంపులు నడిపాడు,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా వైఎస్సార్ రెండు సార్లు పనిచేశాడు,తొలి సారి 1983నుండి 1985 వరకు,రెండో పర్యాయం 1998 నుండి 2000వరకు పదవిలో ఉన్నాడు 1999 నుంచి 2004 వరకు 11వ శాసనసభ ప్రతి పక్ష నేతగా వ్యేవహరించరు,2003 వేసవి కాలంలో ప్రతి పక్షనేతగా ఉన్న సమయంలో పాదయాత్ర చేపట్టి 1,467 కిలోమీటర్ల పర్యటించారు,పాదయాత్ర వలన వ్యక్తిగతంగా వైఎస్ కు మంచి జనాదరణ లభించడమే కాకుండా ఆ తదుపరి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడింది,2004 ఎన్నికల్లో అఖండ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చిన ఘనత కేవలం వైఎస్సార్ కి దక్కింది అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతుల ఉచిత కరెంట్ ఫైల్ మీద సంతకం చేసిన యోధుడు అదే విధంగా 108,104,ఫీజ్ రీయంబర్స్ మెంట్,పెన్షన్స్,పోడు భూముల పట్టాలు,అనేక సంక్షేమ పథకాలను తీసుకొని వచ్చి దేశంలో ఎవరు ప్రవేశ పెట్టని పథకాలు ప్రవేశ పెట్టిన మహానుభావుడు 2004 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వైఎస్సార్ చేసిన అబివృద్దికి 2009 ఎన్నికల్లో ప్రజలు మరల కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారునీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో:సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,చుంచుపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, %ాణవీ% అశ్వారావుపేట కో ఆర్డినేటర్ బద్ది కిషోర్,కాంగ్రెస్ నాయకులు, బత్తుల వెంకటేశ్వరరావు, అనిశెట్టిపల్లి రమేష్, గడ్డిగుట్ట నరేష్, కొండం వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ఆర్ జయంతి

- తెలుగువారి బ్రాండ్ అంబాసిడర్ వైస్సార్
- మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**బూర్గంపాడు, జూలై08(కెరటం ప్రతినిధి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బూర్గంపాడుతో పాటు సంజీవరెడ్డి పాలెం, మోరంపల్లిబంజర, నాగినేనిప్రోలు రెడ్డి పాలెం, సారపాక, లక్ష్మీపురం గ్రామాల్లో వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ఖమ్మం మాజీ పార్ల మెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మోరంపల్లి బంజర, లక్ష్మీపురం, సారపాక గ్రామా లలోని వైఎస్ఆర్ విగ్రహాలకు హాలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటిసారి మండల పర్యాటనకు వచ్చిన పొంగులేటికి పినపాకపట్టినగర్ గ్రామం వద్ద నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా ఉండిపోయే వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పేదవాడి గుండె చప్పుడు బాగా తెలిసిన వ్యక్తి. తెలుగువారికి బ్రాండ్ అంబాసిడర్ అయనన్నారు. తెలుగు జాతి ఉన్నంత కాలం చరిత్రలో రాజశేఖరరెడ్డి నిలిచిపోతారు. దేశంలో సంక్షేమ విప్లవం తీసుకువచ్చిన వ్యక్తి వైఎస్ఆర్ అని కొనిఆడారు. అనంతరం గ్రామ పంచాయతీ పరిశుద్ధి కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వరు డీసీసీబీ డైరెక్టర్ తూళ్లూరి బ్రహ్మయ్య నియోజకవర్గ నాయకులు బట్టా విజయ గాంధీ, శ్రీవాణి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, ఉపసర్పంచులు వెంకటేశ్వర్రెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాచకొం డారెడ్డి, ఐఎన్టీయూసీ నాయకులు పిచ్చిరెడ్డి, వెంకటేశ్వర్రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామారావు, నాయకులు నాగమణి, మహ్మద్ ఖాన్, సతీష్, సుధాకర్రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## ఘనంగా డా. వై.యస్.ఆర్ జయంతి

**బూర్గంపాడు, జూలై08(కెరటం ప్రతినిధి)**

బూర్గంపాడు మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్ గాంధీ మాట్లాడుతూ.... ప్రజల గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా ఉండిపోయే వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ పాలన చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది భజన సతీష్ కుమార్, పూలపల్లి సుధాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మందా నాగరాజు, బి.బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, భుక్య సుగుణ, నాయకులు పాయం వెంకటేశ్వర్లు, శర్పా వెంకటేశ్వర్లు, బోర్రా శ్రీను, తాటి సత్యనారాయణ, గుండె వెంకన్న, కువ్వారపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





## జీ.కే ఓ.సి.పి క్వారీని పరిశీలించిన ఎండీ.రజాక్

**శామ్, జూలై 08(కెరటం ప్రతినిధి)**

పిట్ సెక్రెటరీ చెరిపెల్లి నాగరాజు,నాయకులు, కార్మికుల తో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్ జీ.కే.ఓ.సి.పి, క్వారిని పరిశీలించారు. అక్కడి ఓ.సి క్వారీ నిలువల ను బొగ్గు నిక్షేపాలు ఇతరత్రా విషయలు పరిశీలించటం జరిగింది. కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని ,కార్మికుల ట్రాన్స్ఫర్, ఇతరత్రా విషయాలపై ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రమేష్, మేనేజర్ మురళిలను కలిసి కార్మికులను ఇక్కడే సర్దుబాటు చేయాలని కార్మికులను ఎక్కడకు పంపకుండా జీ.కే ఓ.సి.పి, నందు పనిచేసే విధంగా చూడాలని వారికి వివరించడం జరిగింది. దీనికి అధికా రులు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కమెన్ ఇన్స్పెక్టర్ సదానందం, కనకం కుమార స్వామి, గొపు కుమారస్వామి, భీముడు, విప్లవ రెడ్డి. గణేష్ , జి శ్రీనివాస్ ,రామా రావు, కలవల శ్రీనివా స్,భద్రయ్య, ప్రభాకర్ రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

